విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు

- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి
- అప్పరాచెరువులో విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభం


శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

బత్తలపల్లి: రిజర్వాయర్, చెరువులకు నీరు చేరడంతో రైతులు పంటలు సాగు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. దీంతో విద్యుత్‌కు డిమాండ్ పెరిగినట్లు ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని అప్పరాచెరువులో రూ.2.50 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సబ్ స్టేషన్ల ఏర్పాటు తక్కువగా ఉండేదన్నారు. ఆంధ్రప్రదేశ్ విభజన అనంతరం రాష్ట్రంలో సబ్ స్టేషన్ల ఏర్పాటు చేస్తుండటంతో ఓల్టేజీ సమస్య కూడా తీరిందన్నారు. విద్యుత్ అధికారుల సమస్యలను అర్థం చేసుకోవాలని రైతులు సూచించారు. విద్యుత్ సమస్యలపై టోల్ ఫ్రీ నంబర్ 1912కు ఫోన్ చేసి సమస్యలను చెప్పుకోవచ్చని తెలిపారు. పదవి, హోదాలో ఉన్న రోజుల్లో మనం చేసే చిన్న పనులే ప్రజలకు గుర్తిండిపోతాయన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేస్తే మనకున్న లక్ష్యాన్ని దాటగలిగినప్పుడే గుర్తింపు లభిస్తుందని వెల్లడించారు. రాబోయే మూడు నెలల్లో మరో మూడు సబ్ స్టేషన్లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. హెచ్‌వీడీఎస్ స్కీంలో నియోజకవర్గంలో రూ.230 కోట్లతో పెద్ద ట్రాన్స్‌ఫార్మర్లు తీసేసి, 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్లు తీసుకు రావడంతో లో ఓల్టేజీ సమస్య తీరిందన్నారు. ఈ ఏడాది వర్షాభావంతో విద్యుత్ డిమాండ్ బాగా పెరిగిపోయిందన్నారు.. ఇప్పుడు ఉన్న డిమాండ్‌ను బట్టి చూస్తే రాబోయే రోజుల్లో పంచాయతీకి ఒక సబ్ స్టేషన్ పెట్టే అవకాశం ఉందన్నారు. తాను ఎమ్మెల్యే అయిన తరువాత మండలంలో మూడు సబ్ స్టేషన్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎస్ఈలు వచ్చిన తరువాత జిల్లాకు 44 సబ్ స్టేషన్లు మంజూరైనట్లు పేర్కొన్నారు. వాటిలో నాలుగు మన నియోజకవర్గానికి వచ్చాయని తెలిపారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్లను గతంలో 2014–19 వరకూ మంజూరు చేయించడం జరిగిందన్నారు. ఆ తరువాత వచ్చిన టీడీపీ ఎమ్మెల్యేలు కమీషన్లకు ఆశపడి పనులు చేయించలేదన్నారు. అయితే తాను అధికారంలోకి వచ్చిన తరువాత చేయించినట్లు పేర్కొన్నారు. మన జిల్లాలో ఫీడర్లు సరిగా లేకపోవడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రూ.1,230 కోట్లతో 550 ఫీడర్లను ఏర్పాటు చేస్తున్నారన్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు డిమాండ్ ఎక్కువగా ఉందని, వాటిని త్వరితగతిన ఇచ్చేలా చూడాలని ఎస్ఈని కోరారు. వినియోగదారులు, రైతులు విద్యుత్‌పై అవగాహన ఉండాలన్నారు. ట్రాన్స్‌కో ఎస్ఈ సురేంద్ర మాట్లాడుతూ.. తన స్వగ్రామంలో సబ్ స్టేషన్ ఏర్పాటు చేసి, ప్రారంభించేందుకు రావడం గర్వంగా ఉందన్నారు. సబ్ స్టేషన్ రావడానికి కారణమైన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యే కేతిరెడ్డి, స్థలదాతలకు కృతజ్ఞతలు తెలిపారు. మరో రెండు సబ్ స్టేషన్లు కావాలని ఎమ్మెల్యేను కోరారు. వాటిని కూడా మంజూరు చేయించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అంతకుముందు గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు అధికారులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం సబ్ స్టేషన్‌లో శిలాఫలం, గదులు, ఫీడర్లను ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచు శారదమ్మ, వైస్ ఎంపీపీ గజ్జెల వెంగళరెడ్డి, తహసీల్దార్ యుగేశ్వరి దేవి, ఎంపీడీఓ సాయిమనోహర్, ఏఈఈ రమేష్, ఈఈ మోహనమ్మ, డీఈఈ రఘు, ఏఈఈలు శివయ్య, ప్రతాప్, సౌమ్య, ఎంఈఓ సుధాకర్‌నాయక్, ఏపీఓ ఆదెప్ప, ఐకేపీ ఏరియా కో–ఆర్డినేటర్ రామేశ్వర రెడ్డి, ఏపీఎం సుదర్శన్ రాజు, రైతు విభాగం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కమతం ఈశ్వరయ్య, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ జయరామిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రాంభూపాల్ రెడ్డి, సాగునీటి సంఘం మాజీ అధ్యక్షుడు వెంకటరంగారెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, మండల నాయకులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

విషజ్వరాలపై అప్రమత్తత అవసరం


నీటిలోకి ఫినాయిల్ వేస్తున్న వైద్య సిబ్బంది

పుట్టపర్తి అర్బన్: విష జ్వరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ నాగరాజునాయక్ సూచించారు. శుక్రవారం మండలంలోని పెడపల్లి, బత్తలపల్లి గ్రామాల్లో వైద్య సిబ్బంది పర్యటించారు. ప్రజలు ఆరోగ్యవంతమైన జీవనం సాగించాలంటే మంచి పౌష్టికాహారంతో పాటు వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. ఇళ్లలోని నీటి నిల్వలను తరచూ తొలగించి పాత్రలను శుభ్రం చేసి నీటితో నింపాలన్నారు. దోమలు పెరగకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. దోమ తెరలను వాడాలని సూచించారు. వేపాకుతో పొగ పెట్టాలన్నారు. కార్యక్రమంలో సీహెచ్ఓ నగేష్, సూపర్‌వైజర్ వెంకటరమణ, ఎంఎల్‌హెచ్‌పీ సత్యమ్మ, రాధ, ఆరోగ్య కార్యకర్తలు సుస్మిత, రాజశేఖర్, లక్ష్మీదేవి, పద్మావతి, వాణిబాయి తదితరులు పాల్గొన్నారు.

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

కొత్తచెరువు: మండల కేంద్రంలో శనివారం ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు ఓ ప్రకటనలో తెలిపాయి. కొత్తచెరువులోని 1, 2 వార్డుల్లో జామియా మసీదు వీధి నుంచి ఈ కార్యక్రమం ప్రారంభం అవుతుందన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, సచివాలయ సిబ్బంది వలంటీర్లు హాజరుకావాలని కోరారు.

నానోయూరియా వాడకంపై అవగాహన


రైతులకు సూచనలిస్తున్న అధికారులు


కొత్తచెరువు: మండల పరిధిలోని బైరాపురం గ్రామంలో రైతు వెంకటరెడ్డి సాగు చేసిన వరి పొలంలో నానో యూరియా వాడకంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇఫ్కో కంపెనీ వారు నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు అవుటాల రమణారెడ్డి, డీఆర్‌సీ ఏడీఏ సనావుల్లా, విద్యావతి, మండల వ్యవసాయాధికారి నటరాజ్ హాజరయ్యారు. యూరియా వాడకం, అధిక దిగుబడులు సాధించడానికి పాటించాల్సిన మెలకువలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో ఇఫ్కో కంపెనీ ప్రతినిధులు కల్యాణ్, వీఏఏ ప్రతాప్ రెడ్డి, రైతులు జనార్దన్ రెడ్డి, శివారెడ్డి, రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు.

పరామర్శ


మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చుతున్న దుద్దుకుంట వెంకటరామిరెడ్డి

కొత్తచెరువు: కర్ణాటకలోని చిక్‌బళ్లాపూర్ వద్ద గురువారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 13 మంది మృతి చెందిన విషయం విదితమే. ఇందులో కొత్తచెరువు పంచాయతీలోని గోరంట్లపల్లి గ్రామానికి చెందిన పవన్‌కుమార్ కూడా మృతి చెందారు. శుక్రవారం మృతదేహాన్ని గ్రామానికి తీసుకొచ్చారు. విషయం తెలుసుకున్న పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి తండ్రి దుద్దుకుంట వెంకటరామిరెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. రవికుమార్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబానికి ఆర్థికసాయం అందించారు. ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి సాయం అందేలా చూస్తామని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ జగన్మోహన్, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చొరవ చూపండి


మాట్లాడుతున్న ఎంపీడీఓ గంగావతి

చెన్నేకొత్తపల్లి: గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు స్పందించాలని ఎంపీపీ అంజలి, జెడ్పీటీసీ గోవింద రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ గంగావతి అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అనంతరం అన్ని శాఖల అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాములమ్మ, ఈఓఆర్డీ, అశోక్ నాయక్, ఎంపీటీసీ, సర్పంచులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే గ్రామీణాభివృద్ధి


నూతనంగా నిర్మించిన తారు రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి

నల్లచెరువు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌తోనే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఇందుకూరిపల్లి గ్రామం నుంచి మల్లయ్యగారిపల్లి వరకూ రూ.1.31 కోట్లతో నూతనంగా నిర్మించిన 2.39 కి.మీల తారురోడ్డును శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పూజలు చేసి, శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు. సీఎం జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కదిరి నియోజకవర్గంలోని ప్రతి సచివాలయ పరిధిలో దాదాపు రూ.కోటి ఖర్చు చేసి అనేక అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం కులం, మతం, వర్గం, పార్టీ అనే తేడా లేకుండా అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వ పథకాలను అంజేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి పథకాలను అమలు చేశారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు ప్రజలంతా అండగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రమణారెడ్డి, డీఎల్‌డీఓ అంజనప్ప, కన్వీనర్ హైదర్‌వలి, వైస్ ఎంపీపీ నారాయణ స్వామి, సర్పంచ్ స్వర్ణలత, సొసైటీ అధ్యక్షుడు జయచంద్రారెడ్డి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ నాగభూషణ, డైరెక్టర్ ఆదిమూర్తి, జేసీఎస్ కన్వీనర్ రాజశేఖర్, టెంపుల్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, మాజీ చైర్మన్ ఆనంద్‌రెడ్డి నాయకులు వై.రమణారెడ్డి, కరీంఖాన్, లక్ష్మీపతి యాదవ్, మాధవరెడ్డి, సానే హరినాథ్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి, బాలకృష్ణా రెడ్డి, చిన్నపరెడ్డి, ఆదినారాయణ రెడ్డి, పవన్ కుమార్ రెడ్డి, గురు ప్రసాద్‌రెడ్డి, నాసు నరసింహులు, బాషు ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల విధులపై అవగాహన


మాట్లాడుతున్న ఎస్ఐ శ్రీనివాసులు

బత్తలపల్లి: పోలీసుల అమరవీరుల వారోత్సవాల సందర్భంగా శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో పోలీసులు నిర్వర్తించే విధులపై బత్తలపల్లి జెడ్పీ పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఓపెన్ హౌస్ నిర్వహణ, పోలీసుల విధులు, వీహెచ్ఎఫ్ సెట్ నిర్వహణ, లాకప్, రిసెప్షన్, స్టేషన్ రికార్డుల నిర్వహణపై ఎస్ఐ పి.శ్రీనివాసులు వివరించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బందితో పాటు పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నల్లచెరువు: విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలను విద్యార్థులు తెలుసుకోవాలని ఎస్ఐ లింగన్న విద్యార్థులకు సూచించారు. పోలీస్ అమరవీరులు వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు లాకప్, కేసుల వివరాలు, మండల మ్యాప్‌పై అవగాహన కల్పించారు.

ఢిల్లీ తరలిన వలంటీర్లు


నల్లమాడలో వలంటీర్ బాలరాజుకు మట్టితో నింపిన కలశాన్ని అందజేస్తున్న అధికారులు

పుట్టపర్తి టౌన్: కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న మేరా మట్టి–మేరా దేశ్ కార్యక్రమానికి బుక్కపట్నం మండలం జానికాంపల్లి గ్రామానికి చెందిన వలంటీర్ పార్థసారథి ఎంపికైనట్లు ఎంపీడీఓ శ్రీనివాసుల తెలిపారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో వలంటీర్‌ను సన్మానించి, ఢిల్లీకి పంపించారు. జిల్లా వ్యాప్తంగా 15 మంది వలంటీర్లు ఎంపికైనట్లు తెలిపారు. వలంటీర్లు విజయవాడ నుంచి ప్రత్యేక రైలులో ఢిల్లీకి వెళ్లి ప్రధామంత్రి మోదీ నుంచి ప్రశంసాపత్రాలు అందుకుంటారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసులు, ఏపీడీ కృష్ణారెడ్డి, ఏపీఓ రామకృష్ణారెడ్డి, వార్డు మెంబర్ రమణ పాల్గొన్నారు.

నల్లమాడ: 'మేరీ మట్టి–మేరీ దేశ్' కార్యక్రమంలో భాగంగా మండలంలో సేకరించిన మట్టి కలశంతో వలంటీర్ బాలరాజు శుక్రవారం ఢిల్లీకి పయనమయ్యాడు. మండల పరిషత్ కార్యాలయ ఏఓ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. మేరీ మట్టి–మేరీ దేశ్‌లో భాగంగా సేకరించిన మట్టిని ఒక కలశంలో నింపి ప్రతి మండలం నుంచి ఓ వలంటీర్ దేశ రాజధాని ఢిల్లీకి తీసుకెళ్లాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో దొన్నికోట వైఎస్సార్‌సీపీ నాయకులు నాగరాజునాయుడు, ఏపీఓ సూర్యనారాయణ, ఈసీ షేక్షావలి పాల్గొన్నారు.

సామాన్యులకు ఉచితంగా కార్పొరేట్ వైద్యం


ముదిగుబ్బలో వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

ముదిగుబ్బ: సామాన్యుడికి సైతం కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని పలువురు వక్తలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సచివాలయ ఆవరణలో సర్పంచు లక్ష్మీదేవి అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులకు వైద్య పరీక్షలు చేసి, మందులు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటేశ్వర రెడ్డి, భాస్కర్, లోకేశ్వరరెడ్డి, డాక్టర్లు లక్ష్మీ, రాజేంద్ర, దివ్యతేజరెడ్డి, ఈఓఆర్డీ రాధాకృష్ణ, ఎంఈఓ వెంకటరమణ, కార్యదర్శి మంజుల, పీహెచ్ఎం నాగరత్నం, ఎంపిహెచ్ఓ వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

అమడగూరు: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలతో ప్రజలకు మేలు జరుగుతుందని అధికారులు, ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. శుక్రవారం కస్సముద్రం పంచాయతీలో వైద్య శిబిరం జరిగింది. 247 మందికి చికిత్సలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. అలాగే 85 మందికి కంటి పరీక్షలు చేసి 11 మందికి కంటి అద్దాలను పంపిణీ చేశారు. 72 మందికి ఆయుష్మాన్ కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి చంద్రశేఖర్‌రెడ్డి, తహసీల్దార్ వెంకటరెడ్డి, ఎంపీడీఓ మునెప్ప, వైద్యాధికారులు మోనా, అపర్ణ, సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి, సెక్రటరీ సునియా, తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో వైఎస్సార్‌సీపీ నాయకుడి మృతి


హేమనాథరెడ్డి (ఫైల్)

నల్లమాడ: చౌటకుంటపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు కోనపల్లి హేమనాథరెడ్డి (50) అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. కొద్ది రోజుల క్రితం పచ్చ కామెర్ల వ్యాధి సోకడంతో హేమనాథ్‌రెడ్డి తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు. కుటుంబ సభ్యులు అతడ్ని హైదరాబాద్‌కు తరలించి అక్కడ ఓ ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. సాయంత్రం మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకొచ్చి అంత్యక్రియలు చేశారు. మృతుడికి భార్య సుమతి, తల్లిదండ్రులు ఉన్నారు.

నివాళి..

విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ నేత దుద్దుకుంట వెంకట్రామిరెడ్డి చౌటకుంటపల్లికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. హేమనాథరెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ లింగమూర్తి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్, వైస్ ఎంపీపీ కే.సూర్యనారాయణ, సీనియర్ నాయకులు పీవీ భాస్కర్‌రెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాసరెడ్డి, అశోక్‌రెడ్డి పాల్గొన్నారు. అలాగే సీఈసీ సభ్యుడు కొత్తకోట సోమశేఖర్‌రెడ్డి నివాళి అర్పించారు.

సంక్షిప్త సమాచారం

'హీటర్‌తో చంపాలని చూస్తున్నాడు'

కదిరి టౌన్: పెళ్లి జరిగినప్పటి నుంచి భర్త రామ్మోహన్‌రెడ్డి చిత్రహింసలకు గురిచేస్తూ వేధిస్తున్నాడంటూ అడపాల వీధికి చెందిన దివ్యాంగురాలు సానే ఇందిరమ్మ శుక్రవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోస్టల్ అకౌంట్లో ఉన్న డబ్బులను కాజేయాలని చూస్తున్నాడని తెలిపింది. వాటర్ హీటర్ పెట్టి చంపాలని చూస్తున్నాడంటూ ఆవేదన వ్యక్తం చేసింది. ఫిర్యాదు మేరకు రామ్మోహన్‌రెడ్డిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పట్టణ సీఐ నారాయణరెడ్డి తెలిపారు.

ఆర్థిక స్వావలంబన సాధించాలి

ఎన్పీకుంట: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ప్రతి మహిళ ఆర్థిక స్వావలంబన సాధించాలని వెలుగు ఏపీఎం రమణప్ప అన్నారు. మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో శుక్రవారం మండల సమాఖ్య వార్షిక సమావేశం నిర్వహించారు. మండల సమాఖ్య వార్షిక నివేదికకు సంబంధించిన అంశాలపై చర్చించారు. అనంతరం మండల సమాఖ్య పాలకవర్గం ఎన్నిక నిర్వహించారు.

విద్యార్థులకు వరం 'ఓపెన్ స్కూల్'

కదిరి అర్బన్: స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఓపెన్ స్కూల్‌లో ప్రవేశాలకు సత్యసాయి జిల్లా కో–ఆర్డినేటర్స్‌కు ఒక రోజు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఓపెన్ స్కూల్ స్టేట్ కో–ఆర్డినేటర్ అక్బర్ అలీ, జిల్లా ఏడీ లాజర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చదువు మానేసి విద్యార్థులకు ఓపెన్ స్కూల్ ఉపయోగపడుతుందన్నారు. కదిరి డివిజన్‌లో డ్రాపౌట్స్ లేకుండా చూడాలని చెప్పారు. వందశాతం అక్షరాస్యత సాధించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అనంతరం ఇద్దరు డ్రాపౌట్స్ విద్యార్థులను ఓపెన్ స్కూల్‌లో ప్రవేశం కల్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటాచలం, మండల విద్యాధికారులు చెన్నకృష్ణ, ఓబుల్‌రెడ్డి, త్రిమూర్తి, నాగరాజు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

తలుపుల: మండల కేంద్రంలోని కోట ప్రాంతానికి చెందిన ఖాజామోదీన్ కుమార్తె వివాహానికి సేవాదళ్ జోనల్ ఇన్‌చార్జి డీకే బాబు, మండల కన్వీనర్ ఫయాజ్ అహమ్మద్ శుక్రవారం రూ.12 వేల ఆర్థికసాయం అందజేశారు.

టూటౌన్ సీఐకి సన్మానం

ధర్మవరం: ధర్మవరం టూటౌన్ సీఐ అశోక్‌కుమార్‌ను శుక్రవారం వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ నాయకులు చౌడప్ప, నరసింహులు, హరి, రామంజనేయులు తదితరులు కలిశారు. అనంతరం ఆయన్ను శాలువాలతో సత్కరించారు.

ఘనంగా ఉరుసు

ధర్మవరం అర్బన్: పట్టణంలోని కొత్తపేట అజీమ్ అల్ సుల్తాన్ మైనార్టీ చారిటీ ట్రస్ట్ ఆధ్వర్యంలో హజరత్ గౌస్ ఆజామ్ దస్తగిర్ ఉరుసు శుక్రవారం ఘనంగా జరిగింది. ముస్లింలు పెద్ద ఎత్తున హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. శనివారం జియారత్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని అధ్యక్షుడు నాసిర్ అహమ్మద్ తెలిపారు.

ఉరుసులో పాల్గొన్న ఎమ్మెల్యే కేతిరెడ్డి


ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని సన్మానిస్తున్న ముస్లింలు

ధర్మవరం: స్థానిక కొత్తపేటలో ఉన్న అజీమ్ అల్ సుల్తాన్ మైనార్టీ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన హజరత్ గౌస్ ఆజామ్ దస్తగిర్ ఉరుసుకు శుక్రవారం రాత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి హాజరయ్యారు. హజరత్ గౌస్ ఆజం దస్తగిర్ స్వామికి ఎమ్మెల్యే కేతిరెడ్డి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాలతో సత్కరించారు. అనంతరం ముస్లింలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ శంషాద్‌బేగం, ఉషోదయ విద్యానికేతన్ నిర్వాహకుడు, వైఎస్సార్‌సీపీ నాయకుడు చాంద్‌బాషా పాల్గొన్నారు.

సీస్‌పై ఇన్విజిలేటర్లకు శిక్షణ

ధర్మవరం అర్బన్: పట్టణంలోని శ్రీ సత్యకృప డిగ్రీ కళాశాల, శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల విద్యార్థులకు శుక్రవారం సీస్‌పై (స్టేట్ ఎడ్యుకేషనల్ ఎచీవ్‌మెంట్ సర్వే) ఇన్విజిలేటర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ గోపాల్‌నాయక్ మాట్లాడుతూ.. నవంబర్ 3వ తేదీన సీస్ సర్వేలో భాగంగా 3, 6, 9 తరగతుల విద్యార్థులకు పరీక్షలను నిర్వహించనున్నామని తెలిపారు. ఈ పరీక్షల నిర్వహణపై డిగ్రీ కళాశాల విద్యార్థులు ఇన్విజిలెటర్లుగా విధులు నిర్వర్తిస్తారన్నారు. ధర్మవరం, తాడిమర్రి, చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి, రామగిరి మండలాల్లోని పాఠశాలల్లో సర్వే నిర్వహించేందుకు విద్యార్థులను ఎంపిక చేశామన్నారు. కార్యక్రమంలో ఆయా మండలాల ఎంఈఓలు, సీఆర్‌పీలు పాల్గొన్నారు.

అక్రమ మద్యం పట్టివేత

పుట్టపర్తి టౌన్: హిందూపురం సమీపంలోని తూముకుంట చెక్ పోస్ట్ వద్ద కారులో అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యాన్ని సెబ్ పోలీసులు పట్టుకున్నారు. వారి నుంచి 1440 ప్యాకెట్ల కర్ణాటక మద్యం స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి, కారును సీజ్ చేశారు. అలాగే సెబ్ స్టేషన్ పరిధిలో దాడులు నిర్వహించి ఇద్దరు ముద్దాయిల నుంచి 150 ప్యాకెట్ల కర్ణాటక మద్యం స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి మెటర్ సైకిల్‌ను సీజ్ చేశారు.

పీఏసీఎస్ సేవలను వినియోగించుకోండి

ధర్మవరం రూరల్: గొట్లూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఏడీసీసీ బ్యాంక్ మేనేజర్ పురుషోత్తం రైతులకు సూచించారు. మండలంలో గొట్లూరు పీఏసీఎస్ కార్యాలయంలో శుక్రవారం కేసీసీ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కార్యాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుల అభివృద్ధి కోసం పీఏసీఎస్‌లో సభ్యత్వం ఉన్న రైతులకు వ్యవసాయ రుణాలతో పాటు బంగారం రుణాలు, ఉద్యాన పంటల రుణాలను అందిస్తామన్నారు. రుణాలను నిర్ణీత కాలవ్యవధిలో రెన్యూవల్ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీఈఓ ఎస్.నారాయణస్వామి, సిబ్బంది వై.నాగచంద్రప్ప, జీ.నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల పట్టాలివ్వాలి

కదిరి టౌన్: పెనుకొండ పట్టణంలో అర్హులైన నిరుపేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని సీపీఎం నాయకులు కోరారు. ఇళ్ల స్థలాలు ఇవ్వాలని గత మూడు నెలలుగా పోరాటాం చేస్తున్న సీపీఎం నాయకులను గురువారం అర్ధరాత్రి పోలీసులు అరెస్టు చేయడాన్ని ఖండించారు. సీపీఎం నాయకులను విడుదల చేయాలని కోరుతూ శుక్రవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

రైతులకు నష్ట పరిహారం అందించాలి

తాడిమర్రి: ప్రకృతి వైపరిత్యాలతో ఇబ్బందులు పడుతున్న రైతులకు నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జంగాలపల్లి పెద్దన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన రైతు సంఘం నాయకులతో కలసి తహసీల్దార్ నాగరాజుకు వినతిపత్రం అందించారు.

సచివాలయం తనిఖీ

తనకల్లు: మండల పరిధిలోని కోటపల్లి గ్రామ సచివాలయాన్ని ఎంపీడీఓ పూల నరసింహులు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వివరాలను సచివాలయంలో ప్రదర్శించాలని ఆదేశించారు. సచివాలయంలో రెండు రోజుల పాటు ఉచిత ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఆధార్‌కార్డుల్లో ఏవైనా మార్పులు చేర్పులుంటే చేసుకోవచ్చని సూచించారు.

ఇల్లు బాగుందమ్మా..


గృహ ప్రవేశం చేసిన గంగప్ప దంపతులతో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

పుట్టపర్తి అర్బన్: మండల పరిధిలోని కంబాలపర్తి గ్రామానికి చెందిన గంగప్ప నవరత్నాలు–పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా నిర్మించుకున్న ఇంటిని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ప్రభుత్వ సహకారంతో ఇంటిని బాగా నిర్మించుకున్నారంటూ గంగప్ప దంపతులను ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం వారు ఎమ్మెల్యేకు ప్రసాదం అందజేశారు.

అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం


బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

ఓడీచెరువు: చిక్కబళ్లాపూర్ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి భరోసా ఇచ్చారు. శుక్రవారం మండలంలోని మలకవారిపల్లికి చెందిన నారయణప్ప మృదేహానికి నివాళులర్పించారు. కుటుంబానికి ఆర్థికసాయం అందజేశారు. నవాబుకోటకు చెందిన భార్యాభర్తలు వెంకటనారయణ, వెంకట సుబ్బమ్మ మృతికి సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. ప్రభుత్వం ప్రకటించిన ఎక్స్‌గ్రేషియా అందేలా చూస్తామన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి షామీర్ బాషా, అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ లక్ష్మీ రెడ్డి, టౌన్ కన్వీనర్ కోళ్ల కృష్ణారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు రామసుబ్బారెడ్డి, సర్పంచ్ జగన్ మోహన్ చౌదరి, మలక ఆశ్వర్థరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఖాద్రీశుడి సేవలో ఇచ్ఛాపురం పీఠాధిపతి


ప్రవచనాలు చెబుతున్న బాలబ్రహ్మానంద సరస్వతి స్వామి

కదిరి టౌన్: ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామిని శుక్రవారం ఇచ్ఛాపురం పీఠాధిపతి బాలబ్రహ్మానంద సరస్వతి స్వామి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామికి ఆలయ అర్చకులు, సిబ్బంది స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో నరసింహత్తత్వం, ఉపనిషత్తులు ప్రవచనాలను బోధించారు.

టీడీపీ నేతలపై చర్యలు తీసుకోండి


మాట్లాడుతున్న రజక సంఘం నాయకులు

పుట్టపర్తి టౌన్: హిందూపురం నియోజకవర్గం పూలకుంటపల్లిలో రజకులపై దాడి చేసిన సర్పంచ్ మంజునాథ, టీడీపీ నేతలపై చర్యలు తీసుకోవాలని రజక సంఘం నాయకులు కోరారు. శుక్రవారం ఎస్పీ మాధవరెడ్డిని కలసి వినతిపత్రం అందజేశారు. పూలకుంటపల్లిలో నరసింహప్ప, రత్నమ్మ, అరుణమ్మ, రాజశేఖర్‌తో పాటు అరుణ ఒకే కుటుంబానికి చెందినవారు. అరుణ వలంటీర్‌గా విధులు నిర్వర్తిస్తోంది. వలంటీర్‌పై కక్ష సాధింపులో భాగంగా గుడిలో పూజలు చేసే విషయంలో అదే గ్రామానికి చెందిన సర్పంచ్ మంజునాథ్, అతడి అనుచరులైన టీడీపీ నేతలు దాడి చేశారన్నారు. కులం పేరుతో వలంటీర్, ఆమె కుటుంబ సభ్యులను దూషించి, నానా మాటలతో దుర్భాషలాడి దాడి చేసి గాయపరిచినట్లు తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా రజకులకు రక్షణ కల్పించాలని ఎస్పీని కోరారు. కార్యక్రమంలో రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శివప్ప, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరాములు, మహిళా నాయకురాలు కోగిర సువర్ణ, నాయకులు లక్ష్మీనారాయణ, రంగేపల్లి కిష్టప్ప, రాధాకృష్ణ, బాబు, అశ్వర్థ, గంగాద్రి, కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.